పిల్లల మనసులు ... ప్రతి బిడ్డ దినములలో దృష్టాంతరము
... అయినట్టియు
చీరలు—సిల్కు బుర్—పులెస్సు
మీ ప్రియమైన దస్తులకు కావలసిన వస్త్రాలకై
మార్కెట్టు పిచ్చేయండి
బి.ఎల్.చంద్ అండ్ కో.,
"అల్లు వ్యాలు", ఆబిడ్స్ రోడ్, ఫోన్ నెం: 4233
(Khan & Sons)

Reg No H 634 200171 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

వీనస్ ప్రెసెస్
అందమైన బిడ్డ రెడిమేడ్ దుస్తులను తయారు చేయువారు.
H. O. విజయవాడ
బ్రాంచి
8407 రాష్ట్రపతిరోడ్,
సికింద్రాబాద్

సంపుటి 3 హైదరాబాద్, ఆదివారం 18-5-1958 సంచిక 301

ప్రావిడెంట్ ఫండ్ పథకం విస్తృతీకరణ

కార్మికమంత్రుల సమావేశంలో నిర్ణయాలు

ఉద్యోగుల కుటుంబాలకు కూడా వైద్య సౌకర్యాల ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 17

కనీసం 20 మంది ఉద్యోగులు కలిగి ఉన్న అన్ని సంస్థలకు ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని విస్తరింప చేయాలని, ప్రావిడెంట్ ఫండ్ కిందఉద్యోగులు, యజమానులు చెల్లించేవిరాళాన్ని నూటికి 6 1/4 వంతుల నుంచి 8 1/3 వంతుల వరకు పెంచాలని స్పెషల్ మినిస్టీరియల్ కమిటి ఏకగ్రీవంగా చేసిన సిఫార్సులన్నీ కార్మిక మంత్రుల సమావేశంలో నేడు అంగీకరించబడినవి.

ప్రావిడెంట్ పథకం అన్నది ప్రస్తుతం 50 మంది లేక అంతకంటె ఎక్కువ మంది ఉద్యోగులు కలిగిన సంస్థలకు మట్టుకే అమలుపరింపబడుతున్నది. వాణిజ్యసంస్థలలోని ఉద్యోగులకు సైతం ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని అమలుపరింపవలెయాలన్న కమిటి సిఫార్సును కూడా సమావేశం అంగీకరించినది.

స్పెషల్ మినిస్టీరియల్ కమిటి అన్నది బొంబాయి, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, బీహార్ కార్మికమంత్రులతోను, మద్రాస్ రాష్ట్రానికి సంబంధించిన ఒక ప్రతినిధితోను ఏర్పాటు చేయబడినది. కేంద్ర ఉపమంత్రి శ్రీఅబిద్ అలీ కమిటీఅధ్యక్షులు.

సాంఘిక భద్రతకు సంబంధించి స్పెషల్ మినిస్టీరియల్ కమిటి చేసిన సిఫార్సు లన్నిటినీ కూడా సభవారు అంగీకరించారు.

కమిటి చేసిన సిఫార్సులలో ప్రత్యేకంగా గమనించవలసినది మరొకటి కూడా ఉన్నది. ఉద్యోగుల ప్రభుత్వ బీమా పథకం క్రింద ఇన్సూర్ చేయబడిన వ్యక్తుల కుటుంబాలలోని వారందరికీ వైద్యసహాయాన్ని అందజేయాలని ఉద్యోగులు ఎన్నటకు చో అందోళన పుగిస్తున్నారు. కమిటి దీనిని అంగీకరించినది. వారందరికీ సౌకర్యమైనంత త్వరలో హాస్పిటల్ సౌకర్యాలు కలిగించాలనికూడా కమిటి సిఫారసు చేసినది. దీనిని ఆచరణ రూపంలో చేయటానికిగాను చట్టంలో ఇంకా నుంచే అవసరాలు కల్పించబడినప్రకారం యజమానుల విరాళాన్ని నూటికి 4 1/2 వంతులు పెంచాలని కమిటి సూచించినది.

కమిటి చేసిన ఇతర సిఫార్సుల వివరాలు:

(1) కుటుంబాలకు విస్తరింపజేసిన ఆదనపు వైద్య సౌకర్యాలకు సంబంధించి జరిగే ఖర్చు ముత్తంలో రాష్ట్ర ప్రభుత్వాలు స్థానీయ ప్రణాళికా కాలంలో 8 వ వంతు భాగాన్ని భరించాలి (2) ఇన్సూర్ చేసిన ఉద్యోగులకు వారి కార్యాలు గర్భవతులైన సందర్భాలలో ఒక్కొక్కరికి 30 రూపాయలు చెల్లించాలి వైద్యసౌకర్యాలు కుటుంబాలకు కూడా విస్తరించబడినప్పుడే ఇది వర్తిస్తుంది (3) ఉద్యోగుల ప్రభుత్వ బీమా పథకం, ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ పథకాలకు సంబంధించిన పాలక యంత్రాంగాలను ఏకీకరించాలి.

గవర్నర్ తిరిగి వచ్చినా కొత్త సమస్యలేమీ ఉండకపోవచ్చునట

ఒరిస్సా పరిస్థితి

భువనేశ్వర్, మే 17

కాంగ్రెస్ మంత్రి వర్గం రాజీనామా మూలంగా ఒరిస్సాలో ఏర్పడిన పరిస్థితిపై రాష్ట్రపతితోను, ప్రధానితోను చర్చలు జరపడానికి ఢిల్లీ, సిమ్లా వెళ్ళి వచ్చిన గవర్నర్ శ్రీ వై.ఎన్. సుక్తాంకర్ ఈ రోజున ఇక్కడికి తిరిగి వచ్చారు.

ఇక్కడికి చేరుకున్న వెంటనే ఆయన నేనవి రాజధాని పూరీకి కారులోయర్లకి వెళ్ళారు.

గవర్నర్ తిరిగి వచ్చినప్పటికీ రాష్ట్ర రాజకీయాలలో కొత్త మార్పులేమీ రావని భావించబడుతున్నది. ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఆర్.ఎన్. సింగ్ దేవ్ గవర్నర్ గారికి సమాధానం ఇవ్వడానికి మే 20 వరకు గడువు కోరారు. ఆయన ఏమి సమాధానం పంపుతారో తెలుసుకున్న తర్వాతగాని గవర్నర్ కొత్త చర్య ఏదీ తీసుకునే సూచనలు లేవు.

ఖాన్ సాహెబ్ హత్యపై విచారణ జరపటం పోలీసుల బాధ్యత

ప్రభుత్వం లోక్యంగా లేకుండా కొనదని తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రి ప్రకటన

లాహోర్, మే 16

డాక్టర్ ఖాన్ సాహెబ్ హత్యనుగురించి విచారణ జరిపించటం పోలీసుల బాధ్యతనీ, అందులో ప్రభుత్వ ప్రమేయం గానీ, లోపం కలిగి చూపినట్లయితే తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రి ఖాన్ ముస్తఫా అలీ ఖ్విజిల్ బాష్ వెదిక్కడ అన్నారు.

పత్రికా విలేకరుల సమావేశంలో, ఖాన్ సాహెబ్ హత్యకేసు విచారణ సందర్భంలో ముస్లిం లీగ్ నాయకుడైన ఖాన్ అబ్దుల్ ఖయ్యూం ఖాన్ ను ప్రత్యేక పోలీసు అధికారి పిలిపించిన విషయం మీకు ముందుగా తెలుసునా అని ఒకవిలేఖరి అడిగినప్రశ్నకు శ్రీ ఖ్విజిల్ బాష్ పై సమాధానం చెప్పారు.

పత్రికలలో చదవటంతప్ప శ్రీ ఖయ్యూంఖాన్ పిలిపించబడినవిషయం తనకు ముందుగా తెలియదని శ్రీ ఖ్విజిల్ బాష్ అన్నారు.

పురికొల్పేవిధంగా శ్రీ ఖయ్యూం ఖాన్ చేసిన ప్రసంగాలు ఖాన్ సాహెబ్ హత్యకు కారణమని కేంద్రమంత్రులైన మియాఖాఫర్ ఖాన్, ఖాన్ జలాలుద్దీన్ ఖాన్ లుచేసిన ప్రకటన ప్రస్తావించి ఇటువంటి రాజకీయ వాయకులుచేసే దారుణమైన ఆరోపణలు దేశంలోని వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయని శ్రీ ఖ్విజిల్ బాష్ అన్నారు.

రాజకీయ నాయకులు త్వరపడి తప్పు అభిప్రాయపడకుండా చూడాలని ఆయన అన్నారు.

ఫ్రాన్స్ ప్రధానికి అత్యవసరాధికారాలు

తిమ్మానానికి నేషనల్ అసెంబ్లీ ఆమోదం

పారిస్, మే 17

ఫ్రాన్స్ నేషనల్ అసెంబ్లీ నిన్న ప్రధాని శ్రీ ఫ్లిమ్లిన్‌కు 'అత్యవసర' అధికారాలను ఇచ్చింది.

ఫ్రెంచి రిపబ్లిక్‌పై కుట్ర జరుగుతున్నదనీ, కుట్రను అణచివేయటానికి తనకు అత్యవసర అధికారాలను ఇవ్వాలనీ ప్రధాని ఫ్లిమ్లిన్ విజ్ఞప్తి చేసుకున్నారు. ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ సమావేశంలో ఆయన విజ్ఞప్తిని అంగీకరించింది.

ప్రధానికి అత్యవసర అధికారాలను ఇవ్వడం ఫలితంగా, ఆయన ఇష్టప్రకారం ఆర్డినెన్సులు కర్ఫ్యూ ఉత్తరువులు జారీ చేయవచ్చు. అసమానంపై ఆంక్షలు విధించవచ్చు, ప్రదర్శనలు నిషేధించవచ్చును.

ఫ్లిమ్లిన్ అధికారాన్ని స్వీకరించటానికి సిద్ధంగా ఉన్నానని జనరల్ డి గాలె ప్రకటించిన 24 గంటల తరువాత నేషనల్ అసెంబ్లీ ప్రధాని ఫ్లిమ్లిన్‌కు అత్యవసర అధికారాలను ప్రసాదించింది.

ఫ్రెంచి ప్రధానికి అత్యవసర అధికారాలను ఇవ్వడాన్ని తీర్మానానికి అనుకూలంగా 461 వోటు, ప్రతికూలంగా 114 వోటు వచ్చాయి.

నేషనల్ అసెంబ్లీ ప్రసాదించిన ప్రత్యేక అధికారాలను ప్రధాని మూడు నెలలవరకు ప్రయోగించుకొనవచ్చును.

ప్రధాని ప్రతిపాదించిన బిల్లును ఎట్టి మార్పులు చేయకుండా సెనెట్ ఆమోదించినది. బిల్లు ఇక మీదట చట్టంగా చలామణీ అవుతుంది.

ఇది ఇలా ఉండగా, అల్జీరియా సర్వ్ విభాగ స్థాపించబడిన ప్రజా రక్షణ సంఘాలు ఏకమై ఆల్జీర్స్ సంఘానికి లోబడి ఉండగలమని ఆల్జీర్స్‌లో ప్రకటించబడింది.

మిలిటరీ, పౌరసభ్యులతో మంత్రిమండలిని ఏర్పాటుచేస్తూ, ఆల్జీరియాలోని ఫ్రెంచి సర్వసేనాని జనరల్ సలాన్ ఒక ప్రకటన చేయగలడని తెలుస్తున్నది.

ఫ్రెంచి మంత్రివర్గంలో కూడా మార్పులు సంభవమనీ, ముగ్గురు సోషలిస్టు సభ్యులకు మంత్రివర్గంలో సభ్యత్వం లభించవచ్చునని భావించబడుతున్నది.

ఫ్రెంచి వైస్రాయిలకు చెందిన సైనికులలో సెలవుపై స్వస్థలాలకు వెళ్ళినవారు తిరిగి పిలిపించబడుతున్నారు.

పోర్చుగల్ అధ్యక్ష ఎన్నికలు

ప్రతిపక్షాల ప్రదర్శనపై పోలీసు కాల్పులు

లిస్బన్, మే 16

పోర్చుగల్ అధ్యక్ష పదవికి జరగనున్న ఎన్నికలలో ప్రతిపక్షాల తరఫున పోటీ చేస్తున్న స్వతంత్ర సభ్యుడు జనరల్ డెల్గాడో లిస్బన్‌కు తిరిగివచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని తమ ఉత్సాహాన్ని ప్రదర్శించడానికి ప్రజలు జరిపిన ప్రదర్శనలపై పోలీసులు ఈ రోజున కాల్పులు జరిపారు.

ఈ సందర్భంలో అనేక మంది అరెస్టు చేయబడినారుకూడా. కాల్పుల వల్ల గాయపడిన వారు 15 మంది అస్పత్రిలో చేర్చబడినారు. వీరిలో ఇద్దరికి తుపాకి గుళ్ళు తగిలాయి.

జనరల్ డెల్గాడో లిస్బన్‌కు ప్రయాణమై వెళ్తున్న సందర్భంలో ఓపోర్టోలో కూడా ఇలాటి ప్రదర్శనలే ఏర్పాటు చేయబడినవి అక్కడ పోలీసులు లాఠీ ఛార్జి చేశారు. అనేక మందిని అరెస్టు కూడా చేశారు.

గ్రీక్‌లో నూతన ప్రభుత్వం

ఏథెన్స్, మే 17

పాశ్చాత్య దేశాల అభిప్రాయాలకు బలపరచే నేషనల్ రాడికల్ యూనియన్ నాయకుడు కాన్‌స్టాంటిన్ కారమాన్లిస్ నాయకత్వంలో నూతన గ్రీక్ ప్రభుత్వం ఈరోజున పదవీ స్వీకారం చేసినది.

ఈ నెలారంభంలో జరిగిన సార్వత్రిక పార్లమెంటరీ ఎన్నికలలో కారమాన్లిస్ పార్టీకి 72 స్థానాలు లభించాయి. ఈయన ఇంతవరకు అధ్యక్షుడి ప్రభుత్వాన్ని నిర్వహిస్తూ వచ్చిన కాన్‌స్టాంటిన్ జియోర్గాలోపౌలస్ నుంచి పదవీ బాధ్యతలను స్వీకరించారు.

గ్రీక్ పార్లమెంటులోని 128 స్థానాలలోనుంచి తక్కిన స్థానాలలో వామపక్ష ఇ.డి.ఎ. గ్రూపుకు 79, లిబరల్స్‌కు 33, అగ్రేరియన్ పి.ఎ.డి.ఇ. గ్రూపుకు 9, పాపులిస్టు పార్టీకి 4 స్థానాలు ఉన్నాయి.

పాఠ్య పుస్తకాల జాతీయ రణ పథకం క్రింద హైదరాబాద్‌లోని జుబిలీ హాలులో మే 16 వ తేదీన తొలి పుస్తక ప్రచురణను ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపిన దృశ్యం. అధ్యక్ష స్థానంలో ఉన్నవారు విద్యాశాఖ మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు.

అధికార అభ్యర్థులకు పోటీగా కొందరి కాంగ్రెస్‌వాదుల నామినేషన్లు

ఉపసంహరించుకోవాలని పి.సి.సి. అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, మే 17

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డిగారి అధ్యక్షతన గాంధీభవన్‌లో నేడు సాయంత్రం కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, హైదరాబాద్, మహబూబ్ నగర్, మెదక్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు సంబంధించిన జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు ఎగువసభకుగాను తెలంగాణా నుంచి స్థానిక నియోజక వర్గాలనుంచి నిన్న ఎన్నికయిన కాంగ్రెస్ అభ్యర్థుల సమావేశం జరిగినది.

సమావేశం ఆరంభంలో అధ్యక్షులు శ్రీ రంగారెడ్డిగారు అధికార అభ్యర్థులకు పోటీగా కొందరు కాంగ్రెస్ వాదులుఎగువసభకు నామినేషన్లు దాఖలు చేయటంవల్ల ఆ పరిస్థితి ఏర్పడ్డానికి కారణాలను వివరించారు. ఆ పరిస్థితి ఏర్పడటంలో తమ నామినేషన్లు దాఖలు చేసిన వారు తమ నామినేషన్లను ఉపసంహరించుకొని అభ్యర్థుల విజయానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. నిర్ణయానికి రావటానికి వారు వారాలమంగి ఉన్నట్లయితే అందరికీ అవకాశం ఇవ్వటం అసాధ్యమైన విషయం అని ఆయన అన్నారు.

ఆ అర్థం నిర్ణయంలో నల్లగొండ జిల్లా ఎన్నికలు చదవడానికి, అధ్యక్షులు ఒకసారి ఆలోచించి తమ నిర్ణయాన్ని తెలియచేయాలని తమ్మ తులలో అటువంటి తరుణంకూడా చూడాలని శ్రీ బొంగు రంగారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రతినిధులకు ఒక విజ్ఞప్తి చేయటానికి కూడా అయన అన్నారు.

సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు.

ఆ అర్థం నిర్ణయంలో నల్లగొండ జిల్లా ఎన్నికలు చదవడానికి, అధ్యక్షులు ఒకసారి ఆలోచించి తమ నిర్ణయాన్ని తెలియచేయాలని తమ్మ తులలో అటువంటి తరుణంకూడా చూడాలని శ్రీ బొంగు రంగారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రతినిధులకు ఒక విజ్ఞప్తి చేయటానికి కూడా అయన అన్నారు.

ఎగువసభకు నామినేషన్లు

మొత్తం అభ్యర్థుల వివరాలు

హైదరాబాద్, మే 17

ఆంధ్రప్రదేశ్ ఎగువసభలో స్థానిక సంస్థల నియోజక వర్గాలకు సంబంధించిన 41 స్థానాలకుగాను మొత్తం 95 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పట్టభద్రుల నియోజక వర్గాలకు సంబంధించిన 8 స్థానాలకు 58 మంది అభ్యర్థులు, ఉపాధ్యాయుల నియోజక వర్గాలకు సంబంధించిన 8 స్థానాలకు 39 అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

మే 19వ తేదీన నామినేషన్లు పరిశీలించబడతాయి. ఉపసంహరణకు గడువు మే 22: పోటీఉన్న స్థానాలలో జూన్ 22 వ తేదీన పోలింగ్ జరుగు

(మిగతా 4వ పేజీలో)

బారువా అగ్నిప్రమాద బాధితులకు ప్రధానిచే 10 వేలు విరాళం

హైదరాబాద్, మే 17

శ్రీకాకుళం జిల్లాలోని బారువా గ్రామంలో గడచిన నెలలో సంభవించిన అగ్నిప్రమాదంలో నష్టపడిన వారికి సహాయంకోసం ప్రధాని నెహ్రూ తమ నిధిలోనుంచి 10 వేల రూపాయలు విరాళమిచ్చారు.

ఈ అగ్నిప్రమాదంలో 5000 గుడిసెలు, అనేక వస్తువులు కాలిపోయినవి. మొత్తం నష్టం 150 వేలవరకు ఉంటుందని అంచనా వేయబడింది.

రాష్ట్ర ప్రభుత్వంకూడా ఇంతవరకు 22 వేల రూపాయలు సహాయ కార్యక్రమాలపై ఖర్చుచేసినది.

పట్టాలుతప్పిన గుడ్స్ ట్రెయిన్

మద్రాస్, మే 17

దక్షిణరైల్వేలో బెంగుళూరు-పూనా సెక్షన్‌లోఉన్న కడూర్, దేవనూర్ స్టేషన్ లమధ్య, నిన్నసాయంత్రం ఒక గూడ్స్ ట్రెయిన్ పట్టాలుతప్పి పడిపోయినట్టు రైల్వేఅధికారుల వార్తలు తెలుపుతున్నవి. మొత్తం 24 వ్యాగన్‌లలోను 19 వ్యాగన్‌లు పట్టాలు తప్పిపోయాయి. ప్రమాదాలేమీ సంభవించలేదు.

గ్రామ ప్రాంతాలలోనుసగరాలలోను కుటుంబ నియంత్రణ కేంద్రాల స్థాపన

న్యూఢిల్లీ, మే 17

1956 వ సంవత్సరం ఏప్రిల్ నెలలో నగర ప్రాంతాలలో అరు గ్రామ ప్రాంతాలలో ఐదు, మొత్తం పదకుటుంబ నియంత్రణ కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలోగాను 41,778 రూపాయలు మంజూరు చేయబడ్డాయి.

అంధ్ర, బొంబాయి, కేరళ, మైసూరు, పంజాబు, రాజస్థాన్, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలో కుటుంబ నియంత్రణ ఉద్యమాలు నియమించబడ్డాయని, మధ్యప్రదేశ్, పంజాబులు మినహాగా మిగతా అన్ని రాష్ట్రాలలోను కుటుంబ నియంత్రణ సంస్థలు ఏర్పాటు చేయబడినవని, 1957-58 లో గ్రామ ప్రాంతాలలో 309, నగర ప్రాంతాలలో 168 కుటుంబ నియంత్రణ కేంద్రాలు నెలకొల్పబడినవని, 1957-58 సంవత్సరానికి 48 లక్షల రూపాయలు మంజూరు చేయబడినవి. గ్రామ ప్రాంతాలలో 830, నగరాలలో 30 కేంద్రాలు సంకల్పపడిగలవని ప్రకటించబడింది.

దొంగల ముఠాచే సబ్ ఇన్‌స్పెక్టర్ హత్య

జబల్‌పూర్, మే 17

మూంటోసింగ్ అనే బందిపోటు దొంగ ముఠా నిన్న సాగర్ ప్రాంతంలో ఖానగఢీ అనే గ్రామంలో రామ్‌సుందర్ అనే పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌ను కాల్చి చంపి పారిపోయారు. ఒకానొక స్టేషన్‌ను తీవ్రంగా గాయపరచారు.

రామ్‌చందర్ కానిస్టేబుల్‌తో కలిసి ఒక కేసు దర్యాప్తుకోసం ఆ గ్రామానికి వెళ్ళాడట. అప్పుడు ఈ దుర్ఘటన జరిగినది. వెంటనే పోలీసు ఉపబలం ఖానగఢీకు ప్రయాణమై వెళ్ళారు.

దవానల ప్రమాదం

పనమ్మర్గి, మే 16

ఇక్కడికి 8 మైళ్ళ దూరంలోఉన్న పాగ్రాపద్ద అంగ్యాలకు నిప్పంటుకొన్నట్టు, వాటిని ఆర్పటానికిగాను అగ్నిమాపకదళాలు పరుగు పరుగు ఇక్కడికి వెళ్ళినట్టు వార్తలు తెలిసినవి.

సాత్పురా లోయ ప్రాంతంలో వారంరోజులక్రితం పెద్ద దవానలం విజృంభించిన విషయం పాఠకులకు విదితమే. ఇది రెండవసంఘటన. మొదట దవానలాన్ని, వారంరోజులు యుద్ధం చేసిన తరువాత అగ్నిమాపక దళాల వారు నేటికి అదుపులోకి తీసుకొని వచ్చారు.

హైదరాబాద్, మే 17

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సెనెటర్ల సమావేశం మే 19 వ తేదీ సాయంత్రం 5 గంటలకు కార్పొరేషన్ హాల్‌లో జరుగును.

రాష్ట్ర ప్రభుత్వం పొదుపు చర్యలు

రెవెన్యూ బోర్డుల్లో 150 పదవులు రద్దు

మరో ఆరు నెలల్లో మరికొన్ని పదవులు రద్దు చేయబడగలవని వెల్లడి

హైదరాబాద్, మే 17

రెవెన్యూ బోర్డులో ఒక సహాయ కార్యదర్శి పదవి, ఒకసెటిల్మెంట్ డైరెక్టర్ పదవి, ఒకసర్వే అసిస్టెంట్ డైరెక్టర్ పదవి, ఎనిమిది సూపరింటెండెంట్ పదవులతో సహా మొత్తం 150 పదవులను రద్దు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం వెంటనే అమలులోనికి వస్తుంది.

ఈ నిర్ణయం ఫలితంగా రెవెన్యూ బోర్డులో ప్రస్తుతమున్న పదవులు రద్దు అవటమేగాక ఇప్పుడు పనిచేస్తున్న వారిలోనుంచి 30 మంది గుమాస్తాలు, 10 మంది నాలుగవతరగతి ఉద్యోగులు తొలగించబడుతారు.

ఇప్పటివరకు 288 పదవులురద్దుచేయటంతో 88 మంది (ఇందులో 51 మంది క్లైస్టులు, 37 మంది నాలుగవ తరగతి ఉద్యోగులు) తొలగించటం పాఠకులకు విదితమే.

రాష్ట్రంలోని పంచాయతీలకు తగ్గించబడుతారు

పంచాయతీలకు ఇచ్చే గ్రాంటు కింద ఇప్పటివరకు ఇచ్చిన పదవులు రద్దుచేయబడుతాయని ప్రభుత్వం తన దేశం నుంచి బహిష్కరించినట్లు విలేకరులకు చెప్పారు.

ఈ పథకం వల్ల ప్రభుత్వానికి పాలీవారు కొండంతల రూపాయలు ఆదా అవుతుందని ఆయన అన్నారు.

మరో 6 మాసాల అంతరం రెవెన్యూ బోర్డులో మరికొన్ని పదవులను రద్దుచేయటం, మరికొంత మంది గుమస్తాలను, నాలుగవ తరగతి సిబ్బందిని తొలగించడం జరుగవచ్చునని ఆయన అన్నారు.

గాంధీ సచివాలయంలో ప్రభుత్వం ప్రకటించబడింది

సిరియన్‌ల బహిష్కరణ

డెమాస్కస్, మే 17

సరిహద్దు ప్రాంతాలలో ఉన్న 1300 మంది సిరియన్‌లను లెబనాన్ ప్రభుత్వం తన దేశం నుంచి బహిష్కరించినట్లు సిరియా పత్రికలు నేడు వార్తలు ప్రచురించినవి.

ఎమ్మెల్యే, మే 17

అక్కడకు 50 మైళ్ళ దూరంలో ఉన్న ఆంగ్లో అమెరికన్ లలో నిన్న జరిగిన ప్రేలుడు ప్రమాదం ఫలితంగా గనిలో పనిచేస్తున్న ఐదుగురు వ్యక్తులు గాయపడినట్లు అక్కడకు చేరిన వార్తలు తెలుస్తున్నాయి.

నామినేషన్లు

మొత్తం అభ్యర్థుల వివరాలు

హైదరాబాద్, మే 17

ఆంధ్రప్రదేశ్ ఎగువసభలో స్థానిక సంస్థల నియోజక వర్గాలకు సంబంధించిన 41 స్థానాలకుగాను మొత్తం 95 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పట్టభద్రుల నియోజక వర్గాలకు సంబంధించిన 8 స్థానాలకు 58 మంది అభ్యర్థులు, ఉపాధ్యాయుల నియోజక వర్గాలకు సంబంధించిన 8 స్థానాలకు 39 అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

మే 19వ తేదీన నామినేషన్లు పరిశీలించబడతాయి. ఉపసంహరణకు గడువు మే 22: పోటీఉన్న స్థానాలలో జూన్ 22 వ తేదీన పోలింగ్ జరుగు

(మిగతా 4వ పేజీలో)

సమస్త చేనేత, మిల్లు వస్త్రములకు
విజైసేల్స్ ఎంపోరియం
కపూర్ చంద్ బిల్డింగ్, సుల్తాన్ బజార్, హైదరాబాదు.
(A. A.) ఫోన్ : 5427.

వసంతకుసుమాకరం
అతిమూత్రము. మధుమేహము (DIABETES) మొదలగు వ్యాధులను పోగొట్టి బలము నిచ్చును.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం
పోలకల్లూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా
ఆంధ్రదేశమంతటనుముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు
హైదరాబాద్ బ్రాంచ్: 712, సెంట్రల్ బ్యాంకుబిల్డింగ్, టూపీ బజార్

విశ్వావసు నామ సంవత్సరం
ఆదివారం, మే 18, 1958
వైశాఖ అమావాస్య
అమావాస్య రా॥ 11-37
భరణి ఉ॥ 6-17
కౌలవం రా॥ 10-37 వరకు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదకవర్గం 4806
మేనేజ్‌మెంట్ 4960

ఆదివారం, మే 18, 1958

పుస్తక ప్రచురణ

ఆంధ్రప్రదేశ్‌లో పుస్తక పఠనాసక్తి ఇప్పుడిప్పుడే కొంచెం పెరుగుచున్నది. 10, 15 సంవత్సరాలక్రితం ఉన్న పరిస్థితితో పోల్చి చూస్తే, పుస్తక ప్రచురణ వ్యాపారం ఇప్పుడు కొంచెం మెరుగుగా ఉన్నదని నిస్సందేహంగా చెప్పవచ్చును. గత 20 సంవత్సరాలలో జరిగిన విద్యావ్యాప్తిమూలంగా చదువరుల సంఖ్య పెరగటం, హస్తభూషణంగానైన పుస్తకాలను ఆదరించటం, పుస్తక విక్రయశాలల సంఖ్య పెరగటం జరిగింది. అయితే, దీనిని బట్టి పుస్తక ప్రచురణ వ్యాపారం రెపరెప లాడుతున్నదని భావించటం పొరపాటే కాగలదు. సాహిత్యాభిరుచి వల్ల నలిగిపోతున్న పుస్తకాలు, డిటెక్టివ్ నవలలు, తదితర లౌకికాలు గ్రంథాలేగాని, ఉత్తమ సారస్వతానికి ఇంకా అంతగా ప్రజాదరణ లభించటంలేదు. ఇది బహుశా నేటి విద్యావిధానంలో ప్రధాన లోపం కావచ్చు. ఇక రెండవ విషయం ఏమిటంటే పాఠకులలో స్వయంగా డబ్బుపెట్టి పుస్తకాలు కొనే అలవాటు కలుగలేదు. పుస్తకము స్వయంగా కొనిన వ్యక్తి కుటుంబంలోకన్న ఇతర కుటుంబాలలోనే అది ఎక్కువగా చదవబడటం కద్దు. మన రాష్ట్రంలో ప్రతికా ప్రచురణ, పుస్తక ప్రచురణ, అధమాధమ స్థాయిలో ఉండటానికి ఇదే ముఖ్యకారణం.

అయితే, ఒకే పుస్తకాన్ని 20 మంది చదవటం జరుగుతున్నప్పటికీ, కొంత మంది ఇప్పటికీ ప్రచురణ సంస్థలను నిర్వహించటం పెక్కుమందికి ఆశ్చర్యకరంగా తోచవచ్చును. దీనికి కారణం లేకపోలేదు. ప్రచురణ సంస్థలలో చాలా మట్టుకు పాఠ్యపుస్తకాలను ప్రచురించటం ద్వారా వచ్చే లాభంతో తక్కిన పుస్తకాలను ప్రచురించటం ద్వారా వచ్చే నష్టాన్ని సర్దుబాటు చేసుకొంటూవచ్చాయి. ఈ ప్రచురణ సంస్థలు సొంత ముద్రణాలయాలనుఏర్పాటు చేసికొని పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను కూడా ప్రచురిస్తూ వచ్చాయి. ఈ దృష్ట్యా చూచినట్లయితే, మన రాష్ట్రంలో పుస్తక ప్రచురణ పరిశ్రమ, ప్రెస్ పరిశ్రమ కూడా చాలమట్టుకు పాఠ్యపుస్తకాల ప్రచురణపై ఆధారపడి ఉన్నవని చెప్పక తప్పదు.

పాఠ్యపుస్తకాలను జాతీయం చేయటంద్వారా ప్రజలకు చేకూరగల లాభాలేమిటో మొన్న పాఠ్యపుస్తకాల జాతీయకరణ కార్యక్రమానికి ప్రారంభోత్సవంచేసిన సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు వివరించారు. ప్రైవేటు వ్యక్తులు ప్రచురించే పాఠ్యపుస్తకాలలో కానవస్తున్న లోపాలను తొలగించటంమట్టుకే గాక, విద్యార్థులకు సకాలంలో సరసమైన ధరలతో నాణ్యమైన పుస్తకాలను అందజేయాలన్న ఉద్దేశ్యంతోనే పాఠ్యపుస్తకాల ప్రచురణను జాతీయం చేయటం జరుగుతున్నదని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు. ఇది నిజమే కావచ్చు కాని పుస్తక ప్రచురణలో కట్టుబాటైన భాగాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, అందులో గుత్త వ్యాపారం సాగించటంవల్ల ప్రైవేటు పుస్తక ప్రచురణలు, ప్రెస్ పరిశ్రమను దెబ్బతినగలవన్న విషయాన్ని కూడ ప్రభుత్వం గుర్తించవలసియున్నది. మధ్యతరగతి ప్రజలకు జీవనోపాధి కల్పిస్తున్నవాటిలో ఒకటైన పుస్తక ప్రచురణ వ్యాపారాన్ని దెబ్బతీసేటటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం తలపెట్టడం ఎంతవరకు సముచితమో క్షుణ్ణంగా యోచించవలసి ఉంటుంది.

ఒకవేళ ఈ కార్యక్రమం అనివార్యమని ప్రభుత్వం భావించినపక్షంలో, పుస్తక ప్రచురణ పరిశ్రమను ప్రోత్సహించటానికి తగు చర్యలు తీసుకోవలసిన ఖాద్యత ప్రభుత్వంపై ఉన్నది. పుస్తక ప్రచురణ స్వయంపోషకమైన పరిశ్రమగా రాణించలేని దేశంలో ప్రజాస్వామ్య వర్ధిల్లటం అసంభవమన్న విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొనడం అవసరం. రూపాయిలు, అణాలకు సంబంధించిన ఈ ఆలోచనమాట అటుంచి, అసలు ప్రజాస్వామ్యంలో భావస్వాతంత్ర్యానికి సంబంధించిన రంగాలలో ప్రభుత్వం ప్రత్యక్షంగా జోక్యం కల్పించుకోనడం సమంజసమేనా అన్న విషయాన్ని కూడా ప్రభుత్వం దూరదృష్టితో, విశాల దృక్పథంతో ఆలోచించవలసి ఉన్నది. పాఠ్యపుస్తకాల జాతీయకరణ వాంఛనీయం కాదని విద్యావేత్తలు ఖండించడానికి ఇదే ముఖ్యకారణం.

—

తిరుగుబాటుదారుల స్థావరాలపై ఇండోనీషియా విమానాల దాడి

జకార్తా, మే 16

తిరుగుబాటుదార్ల ఆధీనంలో ఉన్న మొలుకాస్ ద్వీపాలలో తెలోలో మొరొటాయ్‌లపై ఇండోనీషియా ప్రభుత్వ వైమానికదళం బాంబులు వేసినట్లు జకార్తా రేడియో ప్రకటించింది.

విమాన దాడి ఫలితంగా పెక్కు భవనాలు నాశనమైనవనీ, మొరొటాయ్‌పద్ద ఒక నౌక మునిగి వేయబడినదనీ, దాడి జరిపిన విమానాలు సురక్షితంగా తిరిగివచ్చాయని రేడియో ప్రకటించింది.

జకార్తా నగరంపై దాడి జరగకుండా పటిష్ట ప్రాంతాలలో విమానాలను పడగొట్టే ఫిరంగులు ఏర్పాటు చేయబడినవని జకార్తా దళ సేనాధిపతి లెఫ్టినెంట్ కర్నల్ డజ్జార్ వెల్లడించారు.

జకార్తా నగర రక్షణకై సైన్య అధికారవర్గ సహకారంతో రక్షణ చర్యలు గైకొనబడుతున్నాయని ఆయన అన్నారు.

అధ్యక్షుడు సుకర్నో పర్యటన నిమిత్తం మార్చు జూనాకు బయలుదేరటానికి ముందు ప్రధానమంత్రిని, పైన పేర్కొనబడిన సంఘటనలను చర్చలు జరిపారు.

చట్టబద్ధమైన స్వేచ్ఛ

డాక్టర్ రాజమన్నార్ వివరణ

మద్రాసు, మే 16

"మానవుడు పుట్టుకతోనే బంధాలతో పుడతాడు. అయితే స్వేచ్ఛకోసం నిరంతరం ఉత్కంఠిస్తుంటాడు" అని మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ పి.వి. రాజమన్నార్ అనేక మంది న్యాయశాస్త్రకోవిదులు, న్యాయవాదులు పాల్గొన్న సమావేశంలో అన్నారు. "చట్టబద్ధమైన స్వేచ్ఛ" అనే అంశంపైన అమెరికా సమాచార శాఖ కార్యాలయం వారు హోటల్ గౌరీ శంకర్‌లో ఏర్పాటు చేసిన గోష్ఠి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ రాజమన్నార్‌గారు పై మాటలు అన్నారు. ఈ గోష్ఠి నాలుగు రోజులపాటు జరిగినది.

చట్టబద్ధ ప్రభుత్వం క్రింద స్వేచ్ఛ అనే భావాన్ని గురించి తెలుపుతూ అమెరికా, భారత దేశాల రాజ్యాంగాలు రెండూ కూడా మహత్తరమైన ఈ సిద్ధాంతాన్ని అనుగుణంగానే నిర్మించబడినవని డాక్టర్ రాజమన్నార్ అన్నారు. "చట్టం అనేది మానవ సమాజానికి పురాదిగాయి వంటిది. నాగరికతకు మూలభూతం చట్టబద్ధమైన ప్రభుత్వం క్రింద నివసించటమే స్వేచ్ఛ అనబడుతుంది" అన్నారు ప్రధాన న్యాయమూర్తి.

అయితే స్వేచ్ఛ అనేది ఎప్పుడు కూడా సంపూర్ణమైనదికాదు వ్యక్తి స్వేచ్ఛకు, ప్రభుత్వాధికారానికి మధ్య సాగుతుండే నిరంతర సంఘర్షణలో న్యాయ నిర్వహణ శాఖ తులాదండం వంటింది.

ఈ విషయంలో అమెరికన్ రాజ్యాంగంలోని సవరణాను గుణలక్షణం, పటిష్టతలకు ఆయన దానిని ప్రశంసించారు. కేసుల పునర్విచారణ అనేది అమెరికన్ రాజ్యాంగం ప్రపంచానికి ప్రసాదించిన సిద్ధాంతం అని ఆయన పేర్కొన్నారు.

ఈ విషయంలో భారత రాజ్యాంగం చాలా వరకు అమెరికా రాజ్యాంగాన్ని అనుసరించిందన్నారు. కనుక అమెరికన్ రాజ్యాంగం గురించి తెలుసుకోవటం వాంఛనీయమూ, అవసరమూ కూడా నన్నారు. ఈ దృష్టితో చూస్తే అమెరికా సమాచార శాఖ వారు ఏర్పాటు చేసిన ఈగోష్ఠి చాలా ముఖ్యమైన దన్నారు.

ఈగోష్ఠిని ఏర్పాటు చేసినందుకు ఆయన అమెరికా సమాచార శాఖ వారిని అభినందించారు. అమెరికా, భారత దేశాల మధ్య సత్సంబంధాలు పెంపొందించటంలో ఇది మరొక అడుగు కాగల దన్నారు.

ఈ గోష్ఠిలో మొదటగా ప్రసంగించవలసి ఉన్న అమెరికాలో ఓక్లహామా ఫెడరల్ మండలం ప్రధాన న్యాయమూర్తి స్టీఫెన్ ఎస్. చాండ్లర్ ఇట్లా అన్నారు: "ప్రజాస్వామ్యంలో సైనా నిరీక్షమైన, పటుతరమైన న్యాయనిర్వహణ శాఖతోకూడిన న్యాయమూర్తులు, న్యాయవాదులే అతిముఖ్యమైన వర్గం. ఈ న్యాయనిర్వాహక శాఖ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య, మనిషికీ, మనిషికీ మధ్యనిలవగలిగినట్టిదై ఉండవలసిఉన్నది. ఈ గొప్ప ప్రజాస్వామ్య విజయానికి కీలకం కూడా వీరే".

ప్రస్తుతం భారతదేశం సందర్శిస్తున్న జస్టిస్ చాండ్లర్, ఇక్కడి తోడి న్యాయశాస్త్రకోవిదుల నందఱ ఈ గోష్ఠి ద్వారా ఎంతో నేర్చుకోగల ననుకుంటున్నానన్నారు

అంతకు ముందు యు. ఎస్. ఐ. యస్. అసిస్టెంటు కల్చరల్ ఆఫీసర్ డ్వాడ్ బి గ్రాన్ సదస్యులకు స్వాగతం చెప్పారు. మరొక అసిస్టెంట్ కల్చరల్ ఆఫీసర్ శ్రీ హారింగ్టన్ ఇ మ్యూల్ వందన సమర్పణ గావించారు. మద్రాసులో అమెరికన్ కాన్సుల్ జనరల్ కూడా ఈ ఉత్సవంలో పాల్గొన్న వారిలో కలరు.

నాలుగు రోజుల ఈ గోష్ఠిలో ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ, మైసూరు రాష్ట్రాల ప్రముఖ న్యాయవాదులు అనేకులు పాల్గొంటున్నారు. మే 18వ తేదీన ఈ గోష్ఠి రెండుసార్లు జరిగినది జస్టిస్ చాండ్లర్ "అమెరికన్ ధర్మశాస్త్ర పునాదులు అన్న విషయం గురించి ఉదయం తొమ్మిది గంటల సమావేశంలోను, "అమెరికా రాజ్యాంగ మూలసిద్ధాంతాలు" అన్న విషయం మీద సాయంత్రం 4-15 గంటలకు జరిగే సమావేశంలోనూ ప్రసంగించారు త్రివేండ్రం లా కాలేజి ప్రొఫెసర్ శ్రీ ఎం. జార్జి అధ్యక్షత వహించారు.

—

నిర్విరామంగా 60 గంటల సేవ

సైకిలు స్వారీ

వర్సంపేటలో ప్రజ్ఞా ప్రదర్శనం

వర్సంపేట, మే 16

కన్యకుమారి నివాసస్థులు శ్రీ ఎస్.ఆర్. మనవాళ రామానుజం, గత 12 వ తేదీ ఉ॥ 9 గంటల నుండి [illegible] 14 వ తేదీ రాత్రి 9 గంటల వరకు (60 గంటలు) నిర్విరామంగా సైకిలుపై స్వారీ చేశారు.

చంబల్ ప్రాజెక్టుపై నివేదిక

న్యూఢిల్లీ, మే 16

చంబల్ ప్రాజెక్టు క్రింద రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోని ఆయకట్టు త్వరగా నీటిపారుదల సౌకర్యాలు ఏర్పాటు చేయడంవల్ల రైతాంగానికే కాకుండా ఆర్థికంగా ఎంతో మేలు జరగగలదని ప్రణాళిక ప్రాజెక్టు మిటీ బాలూకు నీటిపారుదల విద్యుత్తు బృందం చంబల్ ప్రాజెక్టుపై తయారు చేసిన నివేదికలో పేర్కొన్నారు

తమ సిఫారసులు తక్షణమే అమలు జరిపినట్లయితే, ఈ ప్రాజెక్టు క్రింద రూపొందబడే నీటి పారుదల సౌకర్యాల వల్ల ప్రయోజనాన్ని 10 ఏళ్ళ తర్వాత గాక 5 ఏళ్ళలోనే పొందడానికి అవకాశం ఉంటుందని ఈ బృందం అభిప్రాయపడింది. కాల్వల ద్వారా నీటి పారుదల సౌకర్యాలు కల్పించడం వల్ల వ్యావసాయిక వ్యవస్థలో విప్లవాత్మకమైన పరిణామాలు రాగలవని నీటిపారుదల విద్యుత్తు బృందం తన నివేదికలో వ్యక్తం చేసింది.

చంబల్ ప్రాజెక్టు కంట్రోలు బోర్డు చేసిన నిర్ణయాలను అమలు జరపడంలోను, సవివరమైన అంచనాలు రేట్ల షెడ్యూలును తయారు చేయడంలోను రాష్ట్రాలు విరళమైన కాలహరణం చేస్తున్నాయని నివేదికలో వెల్లడించబడింది. ఈ లోపాన్ని సవరించే చిత్తం బోర్డుఅధ్యక్షుడు పూర్తికాలఉద్యోగిగా పని చేయాలని నివేదికలో సిఫారసు చేయబడింది.

రాణా ప్రతాప్ సాగర్ ఆనకట్ట నిర్మాణాన్ని గాంధీ సాగర్ ఆనకట్ట నిర్మాణంతో సమన్వయ పరచాలని కాల్వల నిర్మాణం త్వరితంగా సాగించాలని కాల్వలకు సిమెంటు కాంక్రీటుతో కాక సున్నపు కాంక్రీటుతో పూత పూయాలనీ నీట పారుదల విద్యుత్తు బృందం ప్రతిపాదించబడింది. ఈప్రతిపాదనలఫలితంగా ప్రాజెక్టునిర్మాణంలో కోట్ల రూపాయలు ఆదా కాగలదని బృందం ఆశిస్తున్నది.

1957 ఫిబ్రవరిలో శ్రీ ఎస్.వి. గాడ్గిల్ నాయకుడుగా నీట పారుదల విద్యుత్తు బృందం ఏర్పాటు చేయబడింది. చంబల్ లక్కపల్లి ప్రాజెక్టుల నిర్మాణంలో అర్థికాభివృద్ధి సాధన సంపత్తిని ఎలా సద్వినియోగపరచాలో పరిశీలించడం ఈ బృందం కర్తవ్యం, ఈ బృందంలోని తక్కిన సభ్యులు వీరు: శ్రీ లాల్‌సింగ్, శ్రీ ఎమ్. నరసింహయ్య, శ్రీ సి.ఎల్. హాండా శ్రీ జె.ఎన్. పండిట్, శ్రీ డి.ఎన్. బోర్కర్ బృందానికి కార్యదర్శిగా పనిచేశారు

ఆధునిక మలయాళ నాటక సాహిత్యం

రచన: ఓం చౌరి ఎన్. ఎన్. పిళ్లై

కేరళ రాష్ట్రపు నాటక సాహిత్య చరిత్ర ఎంతో సుసంపన్నమైనది. ఆ నాటకాలకు ఒక విశిష్ట సంప్రదాయం ఉంది వాటిలో కథాకళిగా ప్రసిద్ధి చెందిన నృత్య నాటకాలను వేరే వివరయం చేయనక్కర లేదు. కథాకళి నాటకాల అవతరణకు దోహదం కూర్చిన ప్రాచీన కాలపు కూడియాట్టం నాటకాలు కూడా ఇప్పుడు ప్రదర్శించబడుతున్నాయి. అయితే వాటిని గురించి కేరళ రాష్ట్ర వాసులకే తప్ప ఇతరులకు అంతగా తెలియదు.

ఇప్పుడు ఆపాదించ బడుతున్న అర్థంలో వాటిని నాటకాలనడానికి వీలులేక పోయినా మలయాళ భాషలో అధునిక నాటకాలకు మూలం అవే.

ప్రత్యేక సాహిత్యంగా మలయాళ భాషలో నాటక రచన దాదాపు ఒక శతాబ్దం క్రిందటే ప్రారంభమైంది, మలయాళ నాటకసాహిత్యానికి అనేక ఘట్టాలలో అనేక రకాల దోహదం లభించింది. తొలి దశలో మలయాళ నాటకం సంస్కృత తమిళ, నాటకాల ప్రభావాలకు లోనయింది. కాళిదాసు రచించిన శకుంతల నాటకానికి 80 ఏళ్ళ క్రితమే కేరళ వర్మ చేసిన అనువాదం ఎంతో ప్రసిద్ధికెక్కింది ఆ తరువాత ఇంకా అనేకసంస్కృత నాటకానువాదాలూ, మలయాళ భాషలో మౌలిక నాటకాలు కూడా వెలువడ్డాయి. అయితే తమిళ నాటక ప్రభావం చిరకాలం మనలేదు: అంతకంటే ఎక్కువ ప్రయోజనాత్మకమైన, వాస్తవికమైన ఇతి వృత్తాలతో వెలువడే నాటకాలకోసం ప్రజలు ఉవ్విళ్లూరేవారు.

అదే అధునిక నాటక సాహిత్యానికి నాంది. షేక్స్‌పియర్ మొదలైన పాశ్చాత్య నాటక కర్తల నాటకాలు కూడా అదే కాలంలో అనువదించబడ్డాయి. కొత్తకొత్త ఇతివృత్తాలతో కొత్త రచనా సంవిధానాలతో మౌలిక రచనలుకూడా వెలువడ్డాయి. సువిసిద్ధ నవలా కారుడైన సి.వి. రామన్ పిళ్లే అనేక వ్యంగ్య నాటకాలను రచించారు. మలయాళ భాషలో గద్య నాటకాలకు అదే నాంది వచనం ఎలిగింది. ఆ సమయంలోనే చారిత్రక నాటకాలు కూడా రచింప బడ్డాయి, సాంఘిక దురాచారాలను విమర్శిస్తూ, ఇవి వి కృష్ణ పిళ్లై అనేక ప్రహసనాలనూ, వ్యంగ్యనాటకాలనూ రచించారు. ఆ తరువాత వచ్చిన రచయితలు ప్రముఖవ్యక్తులను గురించి కేరళ చరిత్రలోని కొన్ని ఘట్టాలను గురించి నాటకాలు రచించారు. పౌరాణిక పాత్రల ద్వారా నైతిక విలువలను చిత్రించడానికి కూడా కృషి సాగింది. సమకాలీన నాటకాలలో వ్యంగ్య రచనా ప్రాముఖ్యం తగ్గలేదు.

సంఘ దుర్నీతులను ఖండించడానికి అప్పుడు నాటకం ఒక ముఖ్య సాధనంగా పరిణమించింది సాంఘిక సంఘర్షణలను ప్రతిబింబించే దర్పణంగా నాటకం మారింది. ఇదే నేటి పరిస్థితి సమకాలిన నాటకాలపై ఇబ్సెన్ ప్రభావం ఎంతో ఉంది. ప్రజల సమస్యలు నాటకాలకు ఇతి వృత్తాలయ్యాయి. నాటకాలు ప్రయోగాత్మక మయ్యాయి.

కొన్ని చారిత్రక కారణాలు వల్ల కేరళ రాష్ట్రపు నాటకాలలో రాజకీయ విషయాలకు ప్రాధాన్యం వచ్చింది. వాటికి ఇప్పుడు ప్రజాదరణ లభిస్తోంది కూడా.

మలయాళ భాషలో ఏకాంకిక నాటికలూ, రేడియో నాటికలూ కూడా ఎంతో అభివృద్ధి చెందాయి అయితే కాల్పనిక నాటకాలూ, భావావాద నాటకాలూ రచింపబడుతూ వచ్చినప్పటికీ అవి అంతగా అభివృద్ధి చెందనేలేదు.

కేరళ రాష్ట్రంలో యీనాడు నాటక సాహిత్య రంగంలో విశేషమైన కృషి సాగుతోంది ఈరంగంలో సాధించిన విజయాలు ఇతర భాషావాదులు సాధించిన విజయాల తెరమాత్రమూ తీసిపోవు, అయినా, మలయాళ నాటక రంగంలో ఇప్పుడు తర్కిత చర్వణమే ఎక్కువగా కానవస్తోంది. దేశ స్వాతంత్ర్యసిద్ధి సాంఘిక, ఆర్థిక రంగాలలో వచ్చిన పరిణామాలూ-వీటి ప్రభావం నాటక రచనపై తగినంగా ప్రసరించలేదు. జీవిత సత్యాలను సమగ్రంగా చిత్రించేందుకు నాటక తతువలో యింకా సాహసోపేతమయిన ప్రయోగాలు జరుగవలసిఉంది. అయితే, ప్రతిభ లేమి కొరువ లేదు, అందువల్ల, నాటక సాహిత్యంలో కొంగ్రొత్త ఉద్వేగాలకూ, కొంగ్రొత్త అనుభవాలకూ రూపకల్పన చేయబడి జీవితంలో వెల్లివిరిస్తున్న నవతత్వాలకు ప్రతిబింబంగా అది తీర్చి దిద్దబడగలదని ఆశించ వచ్చును.

పన్ను వేయడానికి వీలులేని పెట్టుబడి

న్యూఢిల్లీ, మే 16

యువకులలో నిక్షిప్తమై ఉన్న శారీరక శక్తిపై ఉత్తరోత్తరాదానికల్ల బాంకులకు గల ప్రయోజనాలపై ఎంతటి మేధావంతుడైన ఆర్థిక మంత్రికూడా పన్ను విధించజాలడని ఆసియా క్రీడల సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ జి. డి. నాంధి మొన్న ఢిల్లీ ఆల్ ఇండియా రేడియో కేంద్రం నుంచి 'క్రీడలు: యువకులు' అనే విషయంపై ప్రసంగిస్తూ చెప్పారు.

జ్వాలాముఖివద్ద సహజ వాయువు లభ్యమయ్యే సూచనలు

న్యూఢిల్లీ, మే 18

నూనె గనుల అన్వేషణకు భారత ప్రభుత్వం యొక్క నూనె, సహజ వాయువుల కమిషను జ్వాలాముఖిలో జరిపిన ప్రత్యక్ష కార్యకలాపాల ఫలితంగా పరీక్షలు జరిపిన మొదటి బావిలోనే సహజ వాయువు లభించే సూచనలు కన్పించినవని కేంద్ర గనులు, ఉక్కు, ఇంధనాల మంత్రిత్వ శాఖ నేడొక ప్రకటన చేసింది. పరిశీలనలు యింకా కొనసాగుతున్నవని కూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

విద్యుత్తు బృందం ఏర్పాటు చేయబడింది. చంబల్ లక్కపల్లి ప్రాజెక్టుల నిర్మాణంలో అర్థికాభివృద్ధి సాధన సంపత్తిని ఎలా సద్వినియోగపరచాలో పరిశీలించడం ఈ బృందం కర్తవ్యం, ఈ బృందంలోని తక్కిన సభ్యులు వీరు: శ్రీ లాల్‌సింగ్, శ్రీ ఎమ్. నరసింహయ్య, శ్రీ సి.ఎల్. హాండా శ్రీ జె.ఎన్. పండిట్, శ్రీ డి.ఎన్. బోర్కర్ బృందానికి కార్యదర్శిగా పనిచేశారు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యా, శిక్షణ బోర్డు

ఒకటవ గ్రేడ్ (లోయర్) డ్రాయింగ్ పరీక్ష ఫలితాలు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యా శిక్షణ బోర్డువారి ఆధ్వర్యంలో గత డిసెంబర్‌లో (తెలంగాణా ప్రాంతంలోని) వివిధ కేంద్రాలలో జరిగిన ఒకటవ (గ్రేడ్ (లోయర్) డ్రాయింగ్ పరీక్షా ఫలితాలు.

(అ) మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నెంబర్లు:

1	2	6	7	9	11	19	21
22	23	24	25	27	29	31
32	34	36	37	38	39	40
41	42	45	47	48	50	51
53	54	55	56	57	58	59
60	65	67	78	79	98	99
100	05	11	12	16	19	19
20	22	26	28	29	30	31	32
35	36	38	39	44	45	46
47	48	53	62	64	66
77	72	73	74	75	76	87
88	89	91	92	95	96	98
99	204	06	07	08	09	11
12	14	17	19	24	28	31
33	35	37	38	40	41	42
44	45	47	49	51	85	89
95	302	20	31	41	42	43
46	47	48	49	50	51	52

మరియు 53.

(ఆ) గ్రూపు పద్ధతి ప్రకారం పూర్తి పరీక్షలో ప్యాసయిన అభ్యర్థుల నెంబర్లు:

43	80	81	82	83	86	87
88	89	90	91	92	93	117
127	256	257	258	259	260
261	263	266	267	269	270
273	274	275	276	278	279
280	281	309	310	322	323
324	326	328	329	355	356

592 మరియు 593

(ఇ) గ్రూపులలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల వివరాలు:

పెయింటింగ్

84 118 126 254 255 మరియు 325.

జియోమెట్రికల్ డ్రాయింగ్ 364 మాత్రమే.

ఈ క్రింది అభ్యర్థులు ఫీహోల్డ్ మరియు మోడల్ డ్రాయింగ్ గ్రూపులలో 1958 లేక 1959 లో జరిగే పరీక్షలలో కృతార్థులు అయితీరవలెను

3	4	5	8	15	17	28	33
35	52	62	64	66	70	77
95	97	101	103	106	107
109	110	113	121	124	133	134
140	141	142	143	149	150
152	155	158	159	160	161
165	168	170	171	177	179
182	183	184	185	190	193
194	200	202	203	205	210
213	216	218	220	222	223
225	226	227	230	232	234
239	246	252	253	283	284
286	287	290	292	294	296
297	298	299	300	301	303
304	305	307	312	313	314
315	316	317	319	330	331
333	334	335	336	337	338
339	340	344	మరియు 345

ఈ క్రింది అభ్యర్థులు పెయింటింగ్‌లో 1958 లేక 1959 పరీక్షలలో కృతార్థులు అయితీరవలెను.

3	4	14	20	52	63	64
66	74	77	101	106	110
113	121	133	134	141
142	143	158	160	161
165	177	179	183	193	194
197	200	202	203	205	210
213	215	216	218	220	222
226	230	234	236	239	243
252	253	283	284	287	294
296	297	298	299	303	305
307	313	315	316	317	319
330	331	333	336	337	338

మరియు 339

ఈ క్రింది అభ్యర్థులు 1958 లేక 1959లో జరిగే పరీక్షలలో జియోమెట్రికల్ డ్రాయింగ్ పరీక్షలో కృతార్థులు అయితీరవలెను.

12	17	62	69	70	97	114
124	140	141	142	150	160
177	193	194	197	205	210
216	220	225	230	236	239
252	253	294	301	303	305
307	314	316	317	339	మరియు

344.

ఈ క్రింది అభ్యర్థులు 1958 లేక 1959లో జరిగే పరీక్షలలో డ్రైయింగ్ పరీక్షలో కృతార్థులు అయితీరవలెను.

4	5	8	10	12	15	20	26
30	52	63	71	72	95	107
110	113	140	163	165	218
222	232	మరియు	246.

1956లో మొదటి సారిగా పరీక్షకు హాజరై కొన్ని గ్రూపులలో మాత్రం ప్యాసై ఏకారణం చేతనైనా మొత్తం పరీక్షలో కృతార్థులు కాక తర్వాత 1958, లేక 1957లో జరిగిన పరీక్షలలో సైతం కృతార్థులు కాని అభ్యర్థులు అరిగి పూర్తి పరీక్షకు హాజరు కావలెను.

ద్వితీయగ్రామ ప్రచారకుల శిక్షణ శిబిరం

భారత్ సేవక్ సమాజ్ శాఖకు గ్రామప్రచారకుల ద్వితీయ వార్షిక శిక్షణ శిబిరం ఇంద్రప్రస్థ గురుకులం పద్ద మార్చి 1 నుంచి ఒకవెలరోజులపాటు ఏర్పాటు చేయబడింది ఇండియాలోని వివిధ ప్రాంతాలకుచెందిన గ్రామప్రచారకులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. వీరు వయస్సు 20, 35 ఏళ్ళ లోపు ఉంటుంది. వీరిలో 7 గురు మహిళలు. ప్రశస్తమైన సాంఘిక సేవ చేసిన ప్రచారకులను ఈ శిబిరంలో శిక్షణ నిమిత్తం ఎన్నుకోడం జరిగింది

కేంద్రభారత్ సేవక్ సమాజ సమాచార శాఖ వారు పంచవర్ష ప్రణాళిక, ప్రచారం, గాంధీజీ సిద్ధాంతాలు, సమాజ కార్యక్రమాలు మొదలైనవాటిలో అభ్యర్థులకు శిక్షణ యిచ్చేనిమిత్తం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

